సూర్య నేటి దినపత్రిక
www.suryaa.com
18వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
బుధవారం 11, డిసెంబర్ 2024 పేజీలు - 8

# యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులకు ఎమ్మెల్యే సన్మానం



నాగారం, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ పార్టీ అనుబంధ యువజన సంఘంలో ఎన్నికల్లో గెలుపొందిన నాగారం మండలానికి చెందిన మండల ఉపాధ్యక్షులు డి.కిరణ్, హుస్సేన్, ప్రధానకార్యదర్శి కొమ్ము నరేష్ తిరుమలగిరి క్యాంపు కార్యలయంలో ఎమ్మెల్యే సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాబోయే స్తానికి సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం కష్టపడి పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటబ్యిక్షం, సోమయ్య, నర్సింహారెడ్డి, మల్లెష్, వెంకన్న, బాళకృష్ణ, దశరథ సంపత్,మహే పాల్గొన్నారు.

# ఈ నెల 15, 16 తేదీలలో గ్రూప్-2 పరీక్షలు

## - గ్రూప్-2 పరీక్షలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలి - అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్



***నల్గొండ జిల్లా బ్యూరో***

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ద్వారా ఈ నెల 15,16 తేదీలలో నిర్వహించనున్న గ్రూప్- 2 పరీక్షలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన తన ఛాంబర్‌లో గ్రూప్-2 పరీక్షల నిర్వహణ విషయమై సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. నల్గొండ జిల్లాలో గ్రూప్-2 పరీక్షలకు 29118 మంది అభ్యర్థులు హాజరవుతున్నారని, ఇందుకుగాను నల్గొండ లో 59, మిర్యాలగూడ పట్టణంలో 28, మొత్తం 87 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. నల్గొండ నుండి 21,777 మంది అభ్యర్థులు, మిర్యాలగూడ నుండి 7941 మంది మొత్తం 29118 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరుకానున్నారని చెప్పారు. గ్రూప్-2 పరీక్షలను జిల్లాలో సవ్యంగా నిర్వహించేందుకుగాను 3 రీజనల్ కో-ఆర్డినేటర్లను, 99 మంది డిపార్ట్మెంటల్ అధికారులను, 31 ఫ్లయింగ్ స్క్వాడ్స్ ను, 17 మంది జాయింట్ రూట్ ఆఫీసర్లను, 244 మంది ఐడెంటిఫికేషన్ ఆఫీసర్లను నియమించినట్లు ఆయన వెల్లడించారు. పరీక్షల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా తగినంత బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులతో కోరారు. ఆయా పరీక్షా కేంద్రాల వద్ద అవసరమైన తనిఖీ ఏర్పాట్లు చేయాలని, అభ్యర్థులు ఎవరు పరీక్ష కేంద్రంలోకి ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకు రాకుండా మహిళ,పురుష అభ్యర్థులకు వేరు వేరుగా తనిఖీలు నిర్వహించాలని పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటిండెంట్లకు చెప్పారు. పరీక్ష నిర్వహిస్తున్న 15 ,16 తేదీలలో ఎలాంటి విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలని ట్రాన్స్కో అధికారులను, తగినన్ని బస్సులు పెంచాలని ఆర్టీసీ అధికారులను, అన్ని పరీక్ష కేంద్రాల వద్ద అవసరమైనంత మెడికల్ సిబ్బందితోపాటు, ప్రథమ చికిత్స కిట్లను ఏర్పాటు చేయాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను, పరీక్ష కేంద్రాల పరిధిలో పరిశుభ్రత ఉండేలా చూసుకోవాల్సిందిగా మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. పరీక్ష కేంద్రాలకు నియమించబడిన ఆర్పీవోలు పరీక్ష కేంద్రాలలో అవసరమైన సౌకర్యాలను కల్పించాలన్నారు. గ్రూప్- 2 పరీక్షలు నిర్వహిస్తున్న అన్ని ప్రభుత్వ సంస్థలకు ఈ నెల 15, 16న స్థానిక సెలవు ప్రకటించినట్లు ఆయన తెలిపారు. పరీక్షలు నిర్వహించే రెండు రోజులు పరీక్షా కేంద్రాల పరిధిలో 144వ సెక్షన్ విధించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా పరీక్షలు నిర్వహించే సమయంలో చుట్టుపక్కల ఉన్న జిరాక్స్ కేంద్రాలను తప్పనిసరిగా మూసివేయాలని ఆయన అన్నారు. గ్రూప్-2పరీక్షలు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12.30 వరకు,మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకు రెండు సెషన్‌లలో నిర్వహించ నున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ గ్రూప్ -2 పరీక్షలు రాసే అభ్యర్థులకు ఈ క్రింది సూచనలు చేశారు.

**అభ్యర్థులకు సూచనలు**

అభ్యర్థులు హాల్ టికెట్లను ఈ నెల 9వ తేదీ నుండి డౌన్ లోడ్ చేసుకోవటానికి వెబ్ సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ఉదయం పరీక్షకు 08:30 గంటల నుండి, మధ్యాహ్నం పరీక్షకు 1.30 గంటల నుండి పరీక్షా కేంద్రంలోకి అనుమతించనున్నట్లు తెలిపారు. ఉదయం 9:30 గంటలకు, మధ్యాహ్నం 2:30 గంటలకు పరీక్షా కేంద్రం గేట్లు మూసివేయడం జరుగుతుందని, గేట్‌లు మూసివేసిన తర్వాత అభ్యర్థులెవరూ పరీక్షా కేంద్రంలోకి ప్రవేశించడానికి అనుమతించడం జరుగదని తెలిపారు. అభ్యర్థులు నలుపు/నీలం బాల్ పాయింట్ పెన్నులు, ఫోటో అతికించిన హాల్ టికెట్,

మిగతా 2లో

# నూతన 108 వాహనాలను ప్రారంభించిన ఎమ్మెల్యే మందుల సామేల్



తిరుమలగిరి, మేజర్‌న్యూస్ : తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యలయంలో నూతన 108 వాహనాలను తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గంలో అంబులెన్స్ సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారని ముఖ్యమంత్రి రేవంత్ దృష్షికి తిసుకువెళ్ళిన వెంటనే స్పందించి తుంగతుర్తి,నాగారం,మద్దిరాల,తిరుమలగిరి మండలాలకు 4నూతన 108 వాహనాలను మంజూరు చేసి కానుకగా ఇచ్చారని తెలిపారు. నియెజకవర్గ ప్రజలకు ఈ వాహనాలు ఎల్లప్పుడు అందుబాటులొ ఉండాలని అన్నారు.తుంగతుర్తిలో 100 పడకల ఆసుపత్రి త్వరలో ప్రారంభిస్తామనిఅన్నారు. తిరుమలగిరి,మెత్కూర్ మండలాల్లో ఉన్న ప్రాథమిక హస్పిటల్‌లను 30 పడకల హస్పిటల్‌గా మెరుగుపరుస్తామని హామీ ఇచ్చారు. నియెజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్యం అందించి అందుబాటులొ ఉండాలని డాక్టర్‌లకు సూచించారు.అడిగిన వెంటనే మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆరోగ్యశాఖా మంత్రి దామెదర్ రాజనర్సింహా లకు ధన్యవాదములు తెలిపారు. ఈ కర్యక్రమంలో డిసిహెచ్ఎస్ డా.వెంకటేశ్వర్లు, తుంగతుర్తి సూపర్‌డెంట్ నిర్మల్,మెడికల్ ఆఫీసర్లు డా.వందన, నాగరాజు, నగేష్,అమూల్య మున్సిపల్ ఛైర్మన్ అనసూయ,మండల పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, అదికారులు తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో రైతుల సమస్యల పై దృష్టి సారించాలి

## కలెక్టర్ హనుమంతు రావు



భువనగిరి, మేజర్‌న్యూస్ : క్షేత్రస్థాయిలో రైతుల సమస్యలపై అధికారులు దృష్టి సారించి, 11వ వ్యవసాయ గణన పకడ్బందీగా నిర్వహించాలని, వ్యవసాయ అధికారులు రైతులకు అండగా వుంటూ క్షేత్రస్థాయిలో తిరిగి రైతులతో మమేకం అవుతూ రైతుల సమస్యలను తెలుసుకోవాలని భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో 11వ వ్యవసాయ గణన శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ శిక్షణ హాజరైన వారికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా డిఏఓ, యమ్ఏఓ, ఏఈఓలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 11వ వ్యవసాయ గణన పకడ్బందీగా నిర్వహించి, త్వరగా పూర్తి చేయాలని కోరారు. 92 క్లస్టర్ గ్రామాలు ఉన్నాయని, సంబంధిత అధికారులందరూ క్షేత్రస్థాయిలో ఉంటూ రైతుల సమస్యలను తెలుసుకోవాలన్నారు. గ్రామాలలో రైతు వేదికలు నిర్వహించాలన్నారు. వ్యవసాయంలో రైతులకు లాభసాటిగా వుండే పంటల మీద అవగాహన కల్పించాలన్నారు. రైతులతో మంచిగా మాట్లాడుతూ స్నేహపూర్వకంగా ఉండాలని తెలిపారు. రైతులకు సంబంధించిన అన్ని అంశాలను తెలియపరుస్తూ సమాచారం డాటా ట్యాబ్ ఎంట్రీలో తప్పకుండా పొందుపరచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రణాళికా అధికారి శామ్యూల్, ఎస్ఓ రాజమ్మ, జిల్లా వ్యవసాయాధికారి గోపాల్, అసిస్టెంట్ డైరక్టర్ అగ్రికల్చర్ అధికారి నీలిమ అగ్రికల్చర్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్లు, ఎమ్‌పిఎస్ఓలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల సర్వేపై అవగాహన

నూతనకల్, మేజర్‌న్యూస్ : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా ఇందిరమ్మ ఇళ్లపై సర్వే నిర్వహించుటకు పంచాయతీ కార్యదర్శులకు, టెక్నికల్ అసిస్టెంట్లకు మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సునీత, తహసిల్దార్ శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.



సూర్య



# అక్రమ అరెస్టులను ఖండించండి



సూర్యాపేట, మేజర్‌న్యూస్ ః ఆశ వర్కర్లపై ప్రభుత్వం నిర్భందం, అక్రమ అరెస్టులను ఖండించాలని ఆశ వర్కర్ల యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు, బిఆర్ టియు జిల్లా అధ్యక్షుడు వెంపటి గురూజీ డిమాండ్ చేశారు. మంగళవారం సూర్యాపేట పట్టణంలో ఆశవర్కర్లను విధుల్లోకి వెళ్ళకుండా పోలీసులు నిర్భందంలో తీసుకోవడం అన్యాయమని యూనియన్ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ వద్ద నిరసన వ్యక్తం చేసి ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మెనిఫెస్టోలో ఆశా వర్కర్లకు 18వేల వేతనం చెల్లిస్తామని ఇచ్చిన హామీని అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. ప్రజాప్రభుత్వంలో నిర్భందాలు ఉండవని, స్వేచ్ఛగా సభలు, సమావేశాలు నిర్వహించుకునే స్వేచ్ఛ ఉంటుందని అధికారంలోకి రాకముందు చెప్పి, అధికారంలోకి వచ్చిన తర్వాత మాట మార్చడం హాస్యాస్పదమని అన్నారు. కుటుంబ పోషణ కొరకు నిర్థిష్ట వేతనం పెంచాలని కోరారు. గత ప్రభుత్వం అమలు చేసిన వేతనం 9750 రూపాయలే అమలవుతుందని ఆ వచ్చే వేతనాలు సరిపోవడంలోదన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీ ప్రకారం 18వేల రూపాయలను తక్షణమే అమలు చేయాలని లేని పక్షంలో భవిష్యత్తులో సమ్మెలోకి వెళితే ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ పట్టణ అధ్యక్షురాలు గౌరీదేవి సక్కుబాయి, కె బైనాబాయ్, పి ఉమా, డి సునీత, ఎం.మణెమ్మ, పి.సైదమ్మ, సునీత, మరియమ్మ, విజయలక్ష్మి, నిర్మల, స్వర్ణలత, సరిత, నాగలక్ష్మి, జయమ్మ, వసంత తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 15,16 తేదీలలో గ్రూప్-2 పరీక్షలు

(మొదటిపేజీ తరువాయి)

ప్రభుత్వం జారీ చేసిన ఏదైనా చెల్లుబాటు అయ్యే ఒరిజినల్ ఫోటో గుర్తింపు కార్డ్‌ని మాత్రమే పరీక్ష హాల్‌లోకి తీసుకురావాలని అన్నారు. అభ్యర్థి ఫోటోగ్రాఫ్, సంతకం ముద్రించిన చిత్రాలు స్పష్టంగా ఉన్నప్పుడు మాత్రమే హాల్ టిక్కెట్ చెల్లుబాటు అవుతుందని, దీన్ని నిర్ధారించుకోవడానికి లేజర్ ప్రింటర్, ప్రాధాన్యంగా కలర్ ప్రింటర్‌తో ఏ4 సైజు కాగితంపై ముద్రించిన హాల్ టికెట్‌ని తీసుకు రావాలని తెలిపారు. పరీక్షా కేంద్రానికి వచ్చే ముందు ముద్రించిన హాల్‌టికెట్‌లోని నిర్దేశిత స్థలంలోఇటీవలి పాస్‌పోర్టు సైజు ఫోటోను గమ్‌తో అతికించాలని, లేకుంటే అభ్యర్థి దరఖాస్తు తిరస్కరణకు గురవుతుందని తెలిపారు. డౌన్‌లోడ్ చేసిన హాల్ టిక్కెట్‌లో అస్పష్టమైన/తగు విధంగా లేని ఫోటో గ్రాఫ్ ఉంటే, అభ్యర్థి మూడు పాస్ పోర్ట్ సైజు ఫోటోలను సక్రమంగా అండర్ టేకింగ్‌తో పాటు www.tspsc.gov వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న ఫార్మాట్‌తో పాటుగా చివరిగా విద్యను అభ్యసించిన సంస్థ గెజిటెడ్ అధికారి/ప్రిన్సిపాల్ చేత ధృవీకరించి తీసుకురావాలని, పరీక్ష హాల్‌లోని ఇన్విజిలేటర్‌కు అప్పగించాలని లేనట్లయితే పరీక్ష హాల్ లోకి అనుమతించడం జరగదని తెలిపారు. అభ్యర్థులు పరీక్షకు కనీసం ఒకరోజు ముందుగా పరీక్షా కేంద్రాన్ని చూసుకోవాలని తెలిపారు. అభ్యర్థులు కాలిక్యులేటర్లు, పేజర్లు, సెల్ ఫోన్‌లు, టాబ్లెట్‌లు, పెన్ డ్రైవ్‌లు, బ్లూటూత్ పరికరాలు, వాచ్, వాలెట్, హ్యాండ్‌బ్యాగ్‌లు, పౌచ్‌లు, రైటింగ్ ప్యాడ్‌లు, నోట్స్, చార్ట్‌లు, లూజ్ షీట్‌లు, ఆభరణాలు, ఏదైనా ఇతర ఎలక్ట్రానిక్ గాడ్జెట్‌లు లేదా రికార్డింగ్ సాధనాలు పరీక్ష కేంద్రంలోకి తీసుకురావడానికి అనుమతి లేదని స్పష్టం చేశారు. అభ్యర్థి చెప్పులు ధరించాలని, బూట్లు ధరించ రాదని సూచించారు. అభ్యర్థుల విలువైన వస్తువులు లేదా వస్తువులను భద్రపరచడానికి కమిషన్ ఎలాంటి క్లాక్ రూమ్/స్టోరేజీ సౌకర్యాన్ని కల్పించదని చెప్పారు. అభ్యర్థి ఆన్‌లైన్ అప్లికేషన్‌లో స్క్రైబ్ / కాంపెన్సేటరీ సమయం క్లెయిమ్ చేసిన పిడబ్ల్యూడి అభ్యర్థులకు, వారు స్క్రైబ్ లేదా పరిహార సమయానికి అర్హులని వారి హాల్ టిక్కెట్‌పై ముద్రించడం జరిగిందని, వారు తప్పనిసరిగా సదరమ్ సర్టిఫికేట్ APPEN-DIX-IIIని చీఫ్ సూపరింటెండెంట్‌కు చూపించాలని తెలిపారు. స్క్రైబ్ లేదా పరిహార సమయాన్ని క్లెయిమ్ చేయడానికి పరీక్ష రోజున హాల్ టికెట్ స్క్రైబ్ అనుమతించబడిన అభ్యర్థులకు మాత్రమే TGPSC ద్వారా స్క్రైబ్ నియమించడం జరుగుతుందని తెలిపారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, డిఆర్ఓ అమరేందర్, నల్గొండ, మిర్యాలగూడ డి.ఎస్.పిలు, మున్సిపల్ కమిషనర్లు, ఇతర అధికారులు హాజరయ్యారు.

# తెలంగాణ తల్లి గౌరవాన్ని కాపాడుకోవడం మనందరి బాధ్యత

## మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

## పార్టీ ఆదేశాలతో మునుగోడులో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం



మునుగోడు, మేజర్‌న్యూస్ః- తల్లి గౌరవాన్ని కాపాడుకోవడం మనందరి బాధ్యత అని బిఆర్ఎస్ పార్టీ మునుగోడు మాజీ ఎమ్మెల్యే కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం మునుగోడు మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశానుసారం బస్టాండ్ ఆవరణంలో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి స్థానిక నాయకులతో కలిసి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి తల్లి పట్ల ఉన్న గౌరవాన్నీ వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చి తమ స్వార్ధ రాజకీయల కోసం కోత్త విగ్రహాని ఏర్పాటు చేయడం తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమేనని గాక ప్రజాస్వామ్య విలువలను అవమానపరచారన్నారు. కాంగ్రేస్ పార్టీ తీసుకుంటున్నా ప్రజా వ్యతిరేక విధానాలను తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారన్నారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చడం ద్వారా ఈ రాష్ట్ర గౌరవానికి చెడగోట్టడమే అని విమర్శించారు. ప్రజల అభిప్రాయాలే ప్రధాన కానీ కాంగ్రేస్ పార్టీ ప్రజల అభిప్రాయాలను పక్కన పెట్టి తమ స్వార్ధ లబ్ధి కోసం ఇలాంటి చర్యలకు పాల్పడడం బాధకారం అని అవేదన వ్యక్తం చేశారు. వెంటనే కాంగ్రేస్ పార్టీ తమ తీరును మార్చుకోవాలన్నారు. లేకపోతే ప్రజల తీర్పు వారికి తగిన బుద్ధి చెప్పే రోజు దగ్గరలోనే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మాజీ జడ్పీటీసీ పెద్దింటి బుచ్చిరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు మందుల సత్యం, మండల ప్రధాన కార్యదర్శి పగిళ్ల సతీష్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు పోలగోని సైదులు గౌడ్, ఎడవెల్లి సురేష్ కుమార్; మారగోని అంజయ్య, మేకల శ్రీనివాస్ రెడ్డి, మాదరబోయిన పరమేష్, జంగిలి సాంబయ్య, ఐతగిపి విజయ్ కుమార్, సింగం సైదులు, బోయపర్తి సురేందర్ , జీడిమోట్ల జలంధర్, వల్లూరి లింగయ్య, ఎరుకోండ శ్రీనివాస్, పూల వెంకటేష్, బంగారు రాజు, బోయ లింగస్వామి, తదితరులు పాల్గోన్నారు.

# సమగ్ర అభివృద్ధికి సిపిఎం కృషి : తుమ్మల




నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : దొడ్డి కొమురయ్య భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో ఉన్న పెండింగ్ ప్రాజెక్టులను త్వరగా తిన పూర్తి చేయాలని డిండి ఎత్తిపోతల ఎస్ఎల్‌బీసీ త్వరగా పూర్తిచేసి లక్షలాది ఎకరాలను సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. పాలకులు మారిన ప్రభుత్వాలు మారిన పేదల బతుకులు మారడం లేదని దోపిడి గురయ్యే వాడు ఉన్నంతకాలం పాలకులు పేదవాడిని దోచుకుంటూనే ఉన్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత బిఆర్ఎస్ ప్రభుత్వం లాగానే మాటలు చెబుతూ కాలం వెళ్ళ తీస్తున్నారు తప్ప మాటలు కోటలు దాటుతున్న ఆచరణ గడప దాటడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ బడ్జెట్ సమావేశంలో నల్గొండ జిల్లా సమగ్ర అభివృద్ధికై పెండింగ్ ప్రాజెక్టుల పూర్తి చేయుటకై తక్షణమే బడ్జెట్ కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తానన్న ఇందిరమ్మ ఇళ్లపై స్పష్టత ఇవ్వాలని అన్నారు. ఎక్కడ సమస్యలు అక్కడే ఉంటే సంవత్సరం పాలన సాధించిన విజయాలని సంబరాలు చేసుకోవడం ఏమిటని ప్రశ్నించారు. నల్లగొండ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రజావిజయోత్సవ సభలో మంత్రులు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండాలని అన్నారు. గత ప్రభుత్వం లాగే కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజా సమస్యల పైన పోరాటం చేసే వారిపై అక్రమ కేసులు అరెస్టు చేయడం ఏమిటని ప్రశ్నించారు. నల్లగొండ జిల్లాలో వరుసగా విద్యా సంస్థలో ఫుడ్ పాయిజన్ అవుతుంటే కంటితుడుపు చర్యలా గ కిందిస్థాయి ఉద్యోగులపై కొరడా జుల్పిస్తున్నారు తప్ప టెండర్లు వేసే నాణ్యతలేని సరుకులు సరఫరా చేస్తున్న కాంట్రాక్టర్లపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ కాకుండా శాశ్వత పరిష్కారం చూపడం లేదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో వచ్చిన హామీలు అమలు చేయాలని లేని పక్షంలో ప్రజల తరఫున పోరాటాలకు సిపిఎం పార్టీ ముందుంటుందని అన్నారు. రాష్ట్రంలో విద్యార్థులకు స్కాలర్షిప్ ఫీజు నెంబర్స్మెంటు విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నదని అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావాలి మార్పు కావాలే అని చెప్పిన మాటలను కాంగ్రెస్ ప్రభుత్వం మర్చిపోయిందన్నారు. తక్షణమే రైతుబంధు నిధులు విడుదల చేయాలని అన్నారు. రాష్ట్రంలో హామీలు అమలు చేయకుంటే పెద్ద ప్రభుత్వానికి పట్టిన గతే ఈ ప్రభుత్వానికి పడుతుందని ఈ సందర్భంగా హెచ్చరించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సాగునీరు త్రాగునీరు ప్రాజెక్టులపై దృష్టి సారించాలని అన్నారు. ఆశ వర్కర్లు తమ హక్కుల కోసం హైదరాబాదులో ఆందోళన చేస్తే పోలీసులు ఇష్టం సారంగా వ్యవహరించి మహిళలన్నీ చూడకుండా బూతులు మాట్లాడుతూ కేసులు బనాయించడం జరిగింది. వెంటనే వారిపై పెట్టిన కేసులు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో అధికార పార్టీ ప్రతిపక్ష పార్టీ, కేంద్రంలో ఉన్న బిజెపి పార్టీ ఒకరిపై ఒకరు బూతులు తిట్టుకుంటూ పత్రికల్లో అవపడుతున్నారు తప్ప ప్రజా సమస్యలపై ఏ ఒక్క రాజకీయ పార్టీ మాట్లాడకపోవడం బాధాకరమన్నారు. పేదల పక్షాన కార్మికుల పక్షాన రైతుల పక్షాన నికరంగా నిజాయితీగా పోరాడే పార్టీ సిపిఎం అని ఉన్నారు. భవిష్యత్తులో పేద మధ్యతరగతి ప్రజల సమస్యల పరిష్కారం కోసం స్థానిక సమస్యల పరిష్కారం కోసం సిపిఎం పార్టీ నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ప్రజలందరినీ చైతన్యపరిచే బలమైన ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య, డబ్బికార్ మల్లేష్, బండ శ్రీశైలం, చిన్నపాక లక్ష్మీనారాయణ, పాలడుగు నాగార్జున, పాలడుగు ప్రభావతి, కందాల ప్రమీల, వీరేపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# సీపీఎం నాయకుల ఆర్థిక సహాయం అందజేత

మునుగోడు, మేజర్‌న్యూస్ ః మండలంలోని కల్వకుంట్ల గ్రామానికి చెందిన బైక్ మెకానిక్ కామల్ల మధు ఇటీవల బైక్ అదుపు తప్పి రోడ్ ప్రమాదంలో మరణించారు. విషయం తెలుసుకున్న కల్వకుంట్ల గ్రామానికి చెందిన సీపీఎం గ్రామ కమిటీ సభ్యులు దేవగొని రాజు, నారగోని సైదులు మంగళవారం నిరుపేద కుటుంబానికి చెందిన మధు తల్లిదండ్రులను పరామర్శించి కుటుంబాన్ని ఆదుకోవాలనీ సంకల్పంతో తమ వంతుగా రూ. 11,000 రూపాయల ఆర్థిక సహాయంను అందజేశారు. ఆపదలో ఉన్న వారికి సీపీఎం పార్టీ అండగా ఉంటుందని ఆ కుటుంబానికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువత. సీపీఎం నాయకులు పాల్గోన్నారు.

# కిట్స్‌లో అవగాహన సదస్సు



కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ పట్టణంలోని కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల లో ఏ.ఐ.ఎం.ఎల్(ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ మిషన్ లెర్నింగ్) -60 రోజుల స్కిల్ డెవలప్మెంట్ కోర్స్ మీద మంగళవారం విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ అవగాహన సదస్సులో ఈ.ఎస్.సీ.ఐ (ఇంజనీరింగ్ స్టాప్ కాలేజ్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్) ప్రతినిధి అయిన ఫ్యాకల్టీ మరియు స్కిల్ డెవలప్మెంట్ హెడ్ ఇంజనీర్ సాయి కిషోర్ ఏ.ఐ.ఎం.ఎల్ -60 రోజుల కోర్స్ మీద అవగాహన కల్పించారు. ఇంజనీర్ సాయి కిషోర్ మాట్లాడుతూ ఈ 60 రోజుల ఏ.ఐ.ఎం.ఎల్ కోర్స్ కేంద్ర స్కిల్ ఇండియా మిషన్ లో భాగమైన ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన పథకం 4.ఓ (పి.ఎం.కె .వి. వై )కింద ఈ స్ సి ఐ ట్రైనింగ్ సెంటర్ ద్వారా విద్యార్థినిలకు ప్రముఖ ట్రైనర్లు చే తరగతులు నిర్వహిస్తామని, తరగతులు అయిపోయిన తర్వాత పరీక్ష నిర్వహించి అరత సాధించిన విద్యార్థులకు ఏ.ఐ.ఎం.ఎల్ ఇంజనీర్స్‌గా సర్టిఫికెట్స్ జారీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాగార్జున రావు, ప్రిన్సిపాల్ డాక్టర్ గాంధీ, ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ జనార్ధన్ అధ్యాపకులు విద్యార్థినిలు పాల్గొన్నారు.

# మండల స్థాయి సీఎం కప్పు క్రీడా పోటీలు ప్రారంభం





కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ మండల పరిషత్ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల యందు కోదాడ మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలను కోదాడ మండల పరిషత్ అభివృద్ధి అధికారి రామచంద్రరావు ఆధ్వర్యంలో ఆర్డీవో సూర్యనారాయణ, మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు.సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడా పోటీలలో రాణించాలని, అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణ పథకాలు సాధించే విధంగా గ్రామీణ, మండల, జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయి సీఎం-కప్ క్రీడా పోటీలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో కోదాడ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, తహసిల్దార్ వాజిద్ అలీ, మున్సిపల్ కమిషనర్ రమాదేవి, ఎంపీ ఓ పాండురంగ, మండల విద్యాధికారి ఎండి సలీం షరీఫ్, వార్డు కౌన్సిలర్లు, కోదాడ మండల స్థాయి పాఠశాలల నుండి వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### అండర్-14 క్రికెట్ టోర్నమెంట్‌కు

# కోదాడ క్రీడాకారుల ఎంపిక






కోదాడ, మేజర్‌న్యూస్ : హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ వేదికగా నిర్వహించే అండర్ 14 టోర్నమెంట్‌లో పాల్గొనే ఉమ్మడి నల్గొండ జిల్లా జట్టుకు కోదాడ క్రికెట్ అకాడమీ క్రీడాకారులు సందేశి రీత్విక్, ధరావత్ ఈశ్వర్ ఎంపికైనట్లు కోచ్ సిద్దిక్ మంగళవారం తెలిపారు. 8 నెలలుగా కోదాడ క్రికెట్ అకాడమీలో కోచ్ షేక్ సిద్దిక్ తెలిపారు. సందేశీ రిత్విక్ జయ స్కూల్‌లో 9వ తరగతి, ధరవత్ ఈశ్వర్ హెూల్ ఫ్యామిలీ స్కూల్ నందు 8వ తరగతి చదువుతున్నారు. ఎంపికైన క్రీడాకారులను మండల విద్యాధికారి సలీం షరీఫ్, కోదాడ క్రికెట్ అకాడమీ ప్రెసిడెంట్ డా. కొత్తపల్లి సురేష్‌లు అభినందించారు.

# ఆశా కార్యకర్తల అక్రమ అరెస్టులు సమంజసం కాదు

### జిల్లా ప్రధాన కార్యదర్శి యాతాకుల మధుబాబు



కోదాడ, మేజర్‌న్యూస్ : తమ సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్న ఆశ కార్యకర్తల అరెస్టు సమంజసం కాదని ఐఎన్టీయూసీ అనుబంధ సంఘం తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మధుబాబుఅన్నారు. మంగళవారం ఆశా కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ మాట్లాడుతూ ఆశా కార్యకర్తల న్యాయమైన సమస్యలను సానుకూల వాతావరణంలో "ప్రజా ప్రభుత్వం" తో చర్చించి సాధించుకుంటామని, సబ్బండ వర్గాల ప్రజలకు, ఉద్యోగులకు, నిరుద్యోగులకు న్యాయం చేస్తున్న ఆశాభవాన్ని వ్యక్తపరిచారు. సమస్యలను పరిష్కరించే విషయంలో ప్రభుత్వానికి కొంత సమయం ఇవ్వాలని ఆశ కార్యకర్తలకు విజ్ఞప్తి చేసారు.ప్రభుత్వం ఆశ కార్యకర్తల న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలని కోరారు. సోమవారం బిఆర్‌టియు ఆధ్వర్యంలో జరిగిన ఆశ కార్యకర్తల సమావేశానికి మా యూనియన్‌కి ఎటువంటి సంబంధం లేదని, కోదాడలో ఉన్నటువంటి 'ఆశా' కార్యకర్తలను ముందస్తు అరెస్టు చేయడం సమంజసం కాదని అన్నారు, త్వరలో స్థానిక శాసనసభ్యులు ' పద్మావతి రెడ్డిని కలిసి జిల్లా మంత్రి దృష్టికి తీసుకెళ్లి 'ఆశ' కార్యకర్తలకు న్యాయం జరిగే విధంగా కార్యచరణ చేస్తామన్నారు. కార్యక్రమంలో 'ఆశ' నాయకురాళ్లు బి.విజయలక్ష్మి, రమణమ్మ, ఆశా బి.వరమ్మ, అరుణ, సుజాత, కవిత, రూప, నాగేంద్ర, రాజ్యం పాల్గొన్నారు.

# జాతీయ మెగా అదాలత్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### చింతపల్లి ఎస్ఐ బి.యాదయ్య

చింతపల్లి, మేజర్‌న్యూస్ : డిసెంబర్ 14వ తేదీ జాతీయ మెగా అదాలత్‌ను జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్ట్ దేవరకొండ నందు నిర్వహించబడుతున్నందున, కక్షిదారులందరూ రాజీ పడదగిన కేసులలో రాజీ పడవలసిందిగా సుప్రీంకోర్టు సూచించినందున ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని చింతపల్లి ఎస్ఐ బి.యాదయ్య తెలిపారు.

# వృద్ధుల చెంతకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : గుట్ట మండల టాస్కా సమావేశంలో జిల్లా అధ్యక్షుడు శెట్టి బాలయ్య యాదవ్. మండల టాస్కా నూతన అధ్యక్ష కార్యదర్శులుగా ముడుంబై జయమోహనాచార్యులు, పులుగం చక్రపాణి వయోవృద్ధుల సంక్షేమానికి ప్రభుత్వం రూపొందించిన పథకాలను వృద్ధులకు అందించేందుకు శాయశక్తులా కృషి చేస్తున్నామని జిల్లా టాస్కా అధ్యక్షకార్యదర్శులు శెట్టి బాలయ్య యాదవ్, ఎర్రగుంట వెంకటేశం అన్నారు. మంగళవారం పట్టణ పద్మశాలి సంఘం భవనంలో మండల టాస్కా అడ్‌హాక్ అధ్యక్షుడు దీకొండ జోగయ్య అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా టాస్కా మండల కమిటీకి ఎన్నికలు నిర్వహించి నూతన నాయకత్వాన్ని ఎన్నికున్నారు. సమావేశానికి తొలుత అడ్‌హాక్ కమిటీ ప్రధాన కార్యదర్శి రాగి సహదేవ్ స్వాగతం పలుకుతూ మండల టాస్కా చరిత్రలో ఇది మరచి పోలేని రోజు అని అన్నారు. వృద్ధాప్యంలో ఏర్పడుతున్న సమస్యల పరిష్కారమే టాస్కా లక్ష్యం అని శెట్టి బాలయ్య యాదవ్ అన్నారు.

***మండల టాస్కా నూతన కమిటీ***

యాదగిరిగుట్ట మండల టాస్కా నూతన అధ్యక్షులుగా ముడుంబై జయమోహనాచార్యులు, ప్రధాన కార్యదర్శిగా పులుగం చక్రపాణి, కోశాధికారిగా గంగసాని రామారావు ఎన్నికయ్యారు. అనంతరం జిల్లా నాయకత్వ సూచన మేరకు మిగిలిన పదవులకు ఏకగ్రీవంగా పూర్తిస్థాయి కమిటీని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా రాఘవుల శశికళ, కె.బాల్‌నర్సయ్య, సహాయ కార్యదర్శులుగా గుంటి యాదగిరి, సరాఫ్ బాలక్రిష్ణ, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా కోల అంజనేయులు, జిల్లా సమన్వయ కర్తగా రాగి సహదేవ్, సంయుక్త కార్యదర్శులుగా ఎస్.గోపాల్, నూకల సుధాకర్ రెడ్డి, సాంస్కృతిక కార్యదర్శిగా మేడి శివకుమార్, కార్యవర్గ సభ్యులుగా దుస్స యాదగిరి, ఎం లక్ష్మణాచార్యులు, పి.క్రిష్ణయ్య, పులుగం బాల్ రాజు, ఎరుకల స్వామిని ఎన్నుకున్నారు. అదేవిధంగా గౌరవ సలహాదారులుగా మొగుళ్ళ నరసింహారెడ్డి, చింతపట్ల రంగా చార్యులు, వంగపల్లి మల్లేశం, దీకొండ జోగయ్య, గంగసాని హన్మంతరావు, గడ్డమీది నారాయణగౌడ్ ఎన్నికయ్యారు.

# మానవ హక్కుల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి




కోదాడ, మేజర్‌న్యూస్ : మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా ప్రజా చైతన్య వేదిక ఆధ్వర్యంలో ఎమ్మెస్ జూనియర్ కాలేజీ ఆవరణలో మంగళవారం చర్చా వేదిక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వుమ్మడి రాష్ట్రంలో మానవ హక్కుల పరిరక్షణ కోసం కృషి చేసిన ప్రొఫెసర్ బాల గోపాల్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం ప్రజా చైతన్య వేదిక కన్వీనర్ రాయపూడి చిన్ని మాట్లాడుతూ 1215 లో ఇంగ్లాండ్ రాజు విడుదల చేసిన మొట్టమొదటి హక్కుల ప్రకటన 'మాగ్న కార్ట్ దీని ఆధారంగా 1948 డిసెంబర్ 10న వెలువడినదే ప్రపంచ మానవహక్కుల దినోత్సవం.మాగ్నా కార్తాలోని అంశాలను మన భారత రాజ్యాంగంలో తీసుకోవడం జరిగిందిఅని తెలిపారు. తమ స్వప్రయోజనాలకై రాజ్యాంగాన్నే మార్చాలనే కుట్రలను పార్లమెంటునే వేదికగా చేసుకోవడం భారతప్రజలకు ద్రోహం చేయడమేఅని అన్నారు. ఈకార్యక్రమంలో పందిరి నాగిరెడ్డి ,హరికిషన్ రామనరసయ్య ,భిక్షం, ఉదయగిరి మస్తాన్, వి.నరసింహారావు, జిఎల్‌ఎన్ రెడ్డి, బడుగుల సైదులు, జాఫర్ బాబు, భద్రం, బాబు, మల్లిఖార్జున్, శ్రీనివాసరావు మల్లయ్య పాల్గొన్నారు.

సూర్య



# తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేసిన బిఆర్ఎస్ నాయకులు



సంస్థాన్ నారాయణపురం (మేజర్ న్యూస్):- బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ పిలుపుమేరకు మునుగోడు మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ ఇన్చార్జ్ కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆదేశాలతో మంగళవారం సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో పాటు సర్వేల్, పుట్టపాక గ్రామాలలో తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రతిష్ఠించిన తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలవేసి తల్లి పట్ల ఉన్న గౌరవాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ తల్లి విగ్రహ మార్పులపై నిరంకుశ వైఖరిని ఖండిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు నర్రి నర్సింహ్మా, నారాయణపురం గ్రామశాఖ అధ్యక్షులు చిలువేరు భిక్షం, తెలంగాణ భిక్షం, ప్రధాన కార్యదర్శి ఎడ్ల సత్తయ్య, మాజీ సర్పంచులు కట్టెల బిక్షపతి, మైల యాదవరెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు మన్నె ఇంద్రసేనారెడ్డి, వీరమల్ల జంగయ్య, జింకల కిరణ్, జనగాం గ్రామశాఖ అధ్యక్షులు ఎదటి తిరుమలేష్, గంగాదేవి సత్తయ్య, చెరుకుపల్లి బీరయ్య, కత్తుల గాలయ్య, సోమనబోయిన చందు యాదవ్, రాసాల వెంకటేష్, సిరిపంగి గాలయ్య, కోంపల్లి నర్సింహ్మా, చిలువేరు ముత్యాలు, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

**నేరేడుచర్ల :** బిఆర్ఎస్ పార్టీ ఆ"ద్వర్యంలో మంగళవారం ప్ర'దాన కూడలి వద్ద



తెలంగాణ తల్లికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా డిసిసిబి డైరక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, సీనియర్ నాయకులు చెన్నోయిన సైదులు మాట్లాడుతూ తెలంగాణ త్లలి విగ్రహాన్ని మార్చి సిఎం రేవంత్‌రెడ్డి తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారని విమర్శించారు. ఆరు గ్యారెంటీల కోసం తెలంగాణ తల్లి ఆభరణాలు అమ్మినట్లు ఉన్నాయని, తీరు మార్చుకోకపోతే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. కార్యక్రమంలో అనంతు శ్రీనివాస్‌గౌడ్, చిత్తలూరి సైదులు,కౌన్సిలర్ సాయి, రాపోలు నవీన్‌కుమార్, గుర్రం మార్కండేయ,పిచ్చిరెడ్డి,లావుడ్యా శ్రీనునాయక్, హుస్సేన్, జిలకర రామస్వామి పాల్గొన్నారు.

**బీబీనగర్ :** కాంగ్రెస్ ప్రభుత్వం మూర్ఖంగా వ్యవహరిస్తూ,అనాలోచితంగా,బాధ్యత



రహితంగా అవగాహక లేకుండా తెలంగాణ తల్లి విగ్రహ రూపురేఖలు మార్చేయడం సరికాదని బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి అన్నారు.బీఆర్ఎస్ వర్కింట్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాలనుసారం ఉద్యమ సమయంలో కవులు,కళాకారులచే తెలంగాణ అస్తిత్వాన్ని చాటుతూ రూపొందిం చబడిన తెలంగాణ తల్లి రూపాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం మార్చడన్ని నిరసనగా తెలంగాణ రాష్ట్రంలో ప్రతి గ్రామంలో నిజమైన తెలంగాణ తల్లి విగ్రహాలకు పాలాభిషేకం చేయాలని పిలుపు మేరకు మంగళవారం మండలంలోని కొండమ గుడు గ్రామంలో గ్రామశాఖ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లి విగ్రహ మార్పిడితో తెలంగాణ చరిత్ర అస్థిత్వంపై దాడి చేస్తున్నారని అన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధించుకోవడానికి కేసీఆర్ అన్ని వర్గాల ప్రజలను ఏకం చేసి అనేక ఉద్యమాలు చేశారని గుర్తు చేశారు.కాంగ్రెస్ అధికారంలోకి రాగానే బీఆర్ఎస్ ఆనవాలు లేకుండా చేయడం కోసం తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చడం బాధాకరమన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కడెం చంద్రశేఖర్, గ్రామశాఖ అధ్యక్షులు శ్రీనివాస్‌తో పాటు మాజీ ప్రజాప్రతినిధులు, యుజన నాయకులు,మహిళా సంఘాల నాయకురాలు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

**గుర్రంపోడ్ :** బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ పిలుపు



మేరకు నాగార్జునసాగర్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ గారిఆదేశాల మేరకు ఈరోజు మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసి,పూలమాల చేసిన బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు నాగులవంచ తిరుపతి రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను పక్కదారిపట్టించే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలన కొనసాగిస్తున్నాడని విమర్శించారు. తెలంగాణ తల్లి విగ్రహముగా లేదని కాంగ్రెస్ తల్లి విగ్రహంగా ఉందని విమర్శించారు. బతుకమ్మ చీరలు ఇవ్వకపోవడం, టీఎస్ ను టీజీగా మార్చడం, రాజముద్రను మార్చడం, తెలంగాణ తల్లి విగ్రహం మార్చడం రేవంత్ రెడ్డి చేతకానితనానికి నిదర్శనం అని విమర్శించారు. వచ్చే స్థానిక ఎలక్షన్లలో కాంగ్రెస్ ప్రభుత్వానికి కర్రు కాల్చి వాత పెట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**తుంగతుర్తి :** బిఆర్ఎస్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ పిలుపు మేరకు



మంగళవారం తుంగతుర్తి మండలం వెలుగుపల్లిలో బిఆర్ఎస్ గ్రామశాఖ ఆధ్వర్యం లో నల్లభ్యాడ్జిలు ధరించి నిరసన తెలియచేస్తూ తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభి షేకం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న టిఆర్ఎస్ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య మాట్లాడుతూ నాలుగు కోట్ల మంది ఉద్యమాల వెల్లువలో రూపుదిద్దుకొన్న తెలంగాణ తల్లిరూపాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం మార్పు చేయడం హేయమైన చర్య అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండాగానీ రాములుగౌడ్, గ్రామాశాఖ అధ్యక్ష కార్యదర్శులు రాములు, యాకోబ్, మండల నాయకులు గుడిపాటి వీరయ్య గ్రామనాయకులు చిట్యాల మల్లయ్య, శ్రీహరి, తుప్పతురి వెంకన్న, సోమేశ్, పరమేష్, లింగయ్య తదితరులు పాల్గొని నిరసన తెలియచేసారు.

**భువనగిరి :** యాదాద్రి జిల్లా భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామంలో బిఆర్ఎస్



జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెం ట్ కేటీఆర్ పిలుపు మేరకు తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2007 సంవత్సరంలో తెలంగాణ తల్లీ విగ్రహం ఏర్పాటు జరిగిందని, ఇప్పుడు విగ్రహ రూపు రేఖలు మార్చడం పై వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు. ఆరు గ్యారంటీలు అమలు చేస్తాం అని ఆ తల్లి ఆభరణాలు అమ్ముకొని పేద తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చెయ్యడం తెలంగాణ తల్లిని అవమానపరచడమే అని ఆవేదన వ్యక్తం చేసారు. ముందు ఇచ్చిన హామీలు, గ్యారంటీలు అమలు చెయ్యాలని అంతేకాని టిఎస్‌ని టిజిగా మార్చడం విగ్రహ రూపురేఖలు మార్చడం అనేవి ప్రభుత్వానికి, కాంగ్రెస్ పార్టీకి తగదు అని ఇలాగే కొనసాగితే ప్రతిచర్యలు తీవ్రంగా ఉంటాయి అని తెలియజేసారు. ఈ కార్యక్ర మంలో మండల పార్టీ అధ్యక్షుడు జనగాం పాండు, మండల ప్రధాన కార్యదర్శి నీల ఓం ప్రకాష్ గౌడ్, తాజ్ పూర్ గ్రామ మాజీ సర్పంచ్ బొమ్మరపు సురేష్, ఓరుగంటి రమేష్ గౌడ్, గంజి సందీప్, పండుగ కిరణ్, యస్.కే యాకుబ్, యస్.కే హైమద్, కోట గోవర్ధన్, ప్రధాన కార్యదర్శి బొమ్మరపు బాల్ రాజు, రాంపల్లి అరుణ్ కుమార్, యస్.కే షరీఫ్, ఉడుత రాజు, ఓరుగంటి హరికృష్ణ, రాంపల్లి మల్లేష్, కోట వెంకటేష్, ఓరుగంటి విట్టల్, పండుగ పురుషోత్తం, బొమ్మరపు రాములు, ర్యాకల నర్సింహా, సొమ్మన పోశాలు, గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**సూర్యాపేట :** తెలంగాణ తల్లి మాది కాంగ్రెస్ తల్లి మీది అంటూ జిల్లా కేంద్రంలో



మంగళవారం బిఆర్ఎస్ శ్రేణులు భారీ ర్యాలీ తీసి, పాత తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపి బడుగుల లింగయ్య యాదవ్ మాట్లాడుతూ కెసీఆర్ చచ్చుడో తెలంగాణ వచ్చుడో అని 14 ఏళ్ళు ఉద్యమం చేసి కెసీఆర్ తెలంగాణ సాధించిండన్నారు. అనంతరం మేధావులు, కవులు, కళాకారులు చేతుల మీదుగా తెలంగాణ విగ్రహాలు రూపుదిద్దుకుందని గుర్తు చేశారు. కాని నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ఔనత్యాన్ని కించపరిచేలా తెలంగాణ సంస్కృతిని విచిన్నం చేసేలా వ్యవహరిస్తున్నాడని దుయ్యబట్టారు. విగ్రహాన్ని మార్పు చేయడం దురదృష్టకరమన్నారు. తెలంగాణ తల్లి దేవతలా ఉండాలని ఆలోచన చేసి అందరూ కలిసి ఏర్పాటు చేసిందేనని, తల్లి విగ్రహాన్ని దేవతలా పూజించడాన్ని ఓర్వలేని రేవంత్‌రెడ్డి నేడు కాంగ్రెస్ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం తెలంగాణ సమాజాన్ని అగౌరవ పర్చడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని, కాంగ్రెస్ తల్లి విగ్రహాలను గాంధీభవన్‌కు గౌరవంగా పంపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై వెంకటేశ్వర్లు, మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాండ్ల అన్నపూర్ణ, మాజీ గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపిపి నెమ్మాది బిక్షం, జడ్‌పిటిసి జీడి బిక్షంల, శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

**కోదాడ :** కోదాడ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, పార్టీ నియోజకవర్గ ఇంఛార్జ్



బొల్లం మల్లయ్య యాదవ్ ఆదేశానుసారం పార్టీ పట్టణ అధ్యక్షుడు షేక్ నయీమ్ ఆధ్వర్యంలో మంగళవారం కోదాడ పట్టణంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. ప్రస్తుత తెలంగాణా ప్రభుత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రి చేస్తున్న ప్రజావ్యతిరేఖ పాలన, ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు ప్రజలు హర్షించేలా లేవని, తెలంగాణ ప్రజలు గుండెల్లో పెట్టుకొని పూజించే తెలంగాణ తల్లిని అవమానిస్తూ కొత్తగా మరొక విగ్రహాన్ని ఏర్పాటు చేయడం యావత్ తెలంగాణ ప్రజలను, తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణాలర్పించిన అమరవీరులను అవమానించడమేనని షేక్ నయీమ్ దుయ్యబట్టారు. వారు కొత్తగా ఏర్పాటు చేసిన విగ్రహం కాంగ్రెస్ తల్లి విగ్రహమే కాని తెలంగాణ తల్లి విగ్రహం కాదు, ఎప్పటికైనా కన్నతల్లి కన్నతల్లే కాని సవతితల్లి కన్నతల్లి కాదని, కేవలం కేసీఆర్ పై కోపంతో ఆయన ఆనవాళ్ళు లేకుండా చేస్తానని చెప్పిన ఈ ముఖ్య మంత్రి ఆయన నిర్మించిన డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ సచివాలయాన్ని కూడా మారు స్తారా..? అని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ సంస్కృతిని, సాంప్రదాయాలను అవమానించేలా ఈ ప్రభుత్వం చేస్తున్న మూర?పు చర్యలు ఆపకుంటే ప్రజలు తగిన బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు షేక్ నయీమ్, కౌన్సిలర్ మేదర లలిత, పార్టీ సీనియర్ నాయకులు సంగిసెట్టి గోపాల్, కర్ల సుందర్ బాబు, మైనారిటీ నాయకులు షేక్ అబ్బుబకర్, షేక్ ఆరిఫ్, చలిగంటి వెంకట్, కాసాని మల్లయ్యగౌడ్, పట్టణ యువజన సంఘాల అధ్యక్షుడు దొంగరి శ్రీను, జానీఆర్ట్స్, సిద్దెల రాంబాబు, గంధం శ్రీను, గొర్రె రాజేష్,ధీకొండ కృష్ణ, మాదాల ఉపేందర్, షేక్ నిజామ్, షేక్ దస్తగిరి, కలకొండ వెంకట నారాయణ, కుడుముల సైదులు, బొర్ర వంశీ, గొర్రెముచ్చు రవి పాల్గొన్నారు.

# బైక్ ర్యాలీతో బయలుదేరి తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం





హాలియా, మేజర్‌న్యూస్ : హాలియా పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి భారీ బైక్ ర్యాలీతో బయలుదేరి తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసిన నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్, మాజీ ట్రైకార్ చైర్మన్ రాంచందర్ నాయక్. నోముల భగత్ కుమార్ రామచందర్ నాయక్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ అస్తిత్వం పై దాడి చేస్తుంది. రేవంత్ రెడ్డి ఏర్పాటు చేసింది తెలంగాణ తల్లి విగ్రహం కాదు, కాంగ్రెస్ తల్లి విగ్రహం తెలంగాణ తల్లికి కాంగ్రెస్ పార్టీ చేసిన అపచారానికి నిరసనగా తెలంగాణ తల్లికి మేము పాలాభిషేకం చేస్తున్నాం. దీక్ష సఫలమైన కేంద్ర ప్రభుత్వం దిగి వచ్చి 2009 డిసెంబర్ 9న తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించింది డిసెంబర్ 9న తెలంగాణ సమాజం విజయ్ దివస్‌గా జరుపుకుంటున్నాము. తెలంగాణ ద్రోహిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేరు చిరస్థాయిగా మిగిలిపోవడం ఖాయం. కాంగ్రెస్ రూపొందించిన తెలంగాణ తల్లి విగ్రహంపై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. ఒక బిఆర్ఎస్ పార్టీ కాదు తెలంగాణ సమస్త ప్రజానికం కవులు, కళాకారులు మేధావులు, విద్యావంతులు, జర్నలిస్టులు కాంగ్రెస్ ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లిని వ్యతిరేకిస్తున్నారు. ఉద్యమ కడలి మధనంలో నుంచి తెలంగాణ తల్లి ఉద్భవించింది. స్వాతంత్ర్య పోరాటంలో భారత మాత విగ్రహాన్ని ఏర్పాటు చేసుకున్నామని, అదేవిధంగా తెలంగాణ ఉద్యమ సమయంలోనే తెలంగాణ తల్లిని ఏర్పాటు చేసుకున్నాము. నా తెలంగాణ కోటి రతనాల వీణ అని కాళోజీ నారాయణ రావు చెప్పారు. అందుకే తెలంగాణ తల్లిని ఆరోజు దేవత రూపంలో ఏర్పాటు చేసుకోవడం జరిగింది. దేవతా రూపంలో ఉన్న తల్లిని చిన్నగా చూపే ప్రయత్నం ఇవాళ కాంగ్రెస్ పార్టీ నాయకులు చేస్తున్నారు. కేసీఆర్ నాయకత్వంలో కవులు, కళాకారులు, శిల్పుల సారధ్యంలో సమిష్టిగా ఆవిర్భవించింది తెలంగాణ తల్లి అని చూడగానే చెయ్యెత్తి దండం పెట్టేలా తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేసుకున్నాం. తెలంగాణకు ప్రత్యేకంగా చేతిలో బతుకమ్మతో తెలంగాణ తల్లిని ఏర్పాటు చేసుకున్నాం అని చెప్పారు. అంత గొప్ప తల్లిని ఈనాడు కాంగ్రెస్ పార్టీ సర్కార్ పేదరాలిని చేసింది. తల్లులను మార్చే దుర్మార్గులు ప్రపంచంలో ఎక్కడా ఉండరు. ప్రభుత్వాలు మారితే తలరాతలు మారాలి గానీ తల్లులు కాదు. తెలంగాణ తల్లిలో బతుకమ్మను మాయం చేయడం అంటే తెలంగాణ అస్తిత్వాన్ని మాయం చేయడమే. సీఎంగా కేసీఆర్ ప్రమాణ స్వీకారం చేసిన రోజే కాంగ్రెస్ తల్లిని సకల మర్యాదలతో గాంధీభవన్‌కు తరలిస్తాం. కార్యక్రమంలో సాగర్ నియోజకవర్గంలోని మండలాలలోని, మున్సిపాలిటీలోని నాయకులు, ప్రజా ప్రతినిధులు, ఉద్యమకారులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# వ్యవసాయ భూమిని పూడ్చిన వారి పై చర్యలు తీసుకోవాలి



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని భీమనపల్లి గ్రామంలోని 278 సర్వే నెంబర్లో గల వ్యవసాయబావిని పూడ్చివేసిన వారిపై చర్యలు తీసుకోవాలని రైతులు గూని బుచ్చయ్య, ఉపునూతుల యాదగిరి, ఉపునూతుల నర్సింహా, శంకరయ్య అన్నారు. మంగళవారం వారు మాట్లాడుతూ గ్రామానికి చెందిన రైతులు నర్సింహా, నారాయణరెడ్డి, మల్లారెడ్డి, పర్వతాలు అనే రైతులు నక్షబాట ఉందని చెప్పి మంగళవారం టిప్పర్లతో మట్టిపోసి వ్యవసాయబావిని పూడ్చారని అన్నారు. 40 ఏళ్లుగా ఉన్న వ్యవసాయబావిపై ఆధారపడి పంటలు పండించామని అన్నారు. అంతేకాక గతంలో ప్రభుత్వం నిధులు మంజూరు చేయగా, చెరువు పూడికతీత పనులు కూడ చేపట్టామన్నారు. భూగర్భజలాలు పెంచే వ్యవసాయబావిని పూడ్చకుండా అడ్డుకొంటే, కోర్టు ఆదేశాలు ఉన్నాయంటూ తమపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చెరువులు, బావులను రక్షించాల్సిన అధికారులు కూడ పట్టించుకోవడంలేదని ఆరోపించారు. అంతేకాక గ్రామం నుంచి హైదర్‌పూర్ శివారు వరకు 18 ఫీట్ల నక్షబాట ఉంటే కేవలం నలుగైదుగురు రైతుల పొలాల నుంచే అక్రమంగా 30 ఫీట్ల బాట చేసి మట్టి పోస్తున్నారని దాంతో తీవ్రంగా నష్టపోతున్నామని అన్నారు. వెంటనే ఉన్నతాధికారులు స్పందించి విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# ప్రజా చైతన్యానికి దిక్సూచి మానవ హక్కులు

కోదాడ, మేజర్‌న్యూస్ : ప్రజాస్వామ్యంలో ప్రజల చైతన్యానికి దిక్సూచి మానవ హక్కు లేనని కోదాడ కెఆర్ఆర్ ప్రభుత్వ అటానమస్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హద్సరాణి అన్నారు. మంగళవారం కేఆర్ ప్రభుత్వ అటానమస్ డిగ్రీ కళాశాలలో చరిత్ర,రాజనీతి శాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి 1948 సంవత్సరం డిసెంబర్ 10న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేసిన మానవ హక్కుల ప్రకటన రోజును మానవ హక్కుల దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. నేడు ఆధునిక ప్రజాస్వామ్య దేశాలన్నీ తమ దేశ పౌరులకు స్వేచ్ఛ, స్వాతంత్రాలు కల్పిస్తూ మానవ హక్కులను అందిస్తున్నాయన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను సద్వినియోగం చేసుకొని బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి దేశ అభివృద్ధికి పౌరులు పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ చందా అప్పారావు, హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ జి సైదులు, రాజనీతి శాస్త్ర అధ్యాపకులు పి.సైదమ్మ, ఎస్.ఎం.రఫీ, జి ఎల్ ఎన్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

## మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్








చింతపల్లి, మేజర్‌న్యూస్ : నల్లగొండ జిల్లా ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్ అన్నారు. మంగళవారం గోడకొండ్ల గ్రామపంచాయతీ ఆవరణలో మాల్ వెంకటేశ్వర్‌నగర్‌కు చెందిన పద్మావతి హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. సుమారు 300 మందికి ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఉచిత వైద్య శిబిరంలో చూసిన వ్యక్తులకు వారు ఇచ్చిన చిట్టి తీసుకొస్తే మూడు నెలల వరకు ఉచితంగా ఓపి చూస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అంగిరేకుల గోవర్ధన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మాస భాస్కర్, గ్యార పోశయ్య, బిజెపి జిల్లా నాయకులు రాజేష్ సాగర్, పంచాయతీ సెక్రెటరీ పద్మ, డాక్టర్ రమేష్, డాక్టర్ గణేష్, డాక్టర్ హుస్సేన్, ఇంచార్జ్ శ్రీనివాస్ రెడ్డి, వెంకటేష్, ఓంకార్, రాజు, కృష్ణ, శివ, శ్రీనివాస్, హాస్పిటల్స్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# రాజీ మార్గమే - రాజ మార్గం

## - మెగా లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి



### - హాలియా ఎస్ఐ సతీష్ రెడ్డి

హాలియా, మేజర్‌న్యూస్ : ఈనెల 14వ తేదీన నిర్వహించనున్న మెగా లోక్ అదాలత్‌లో భాగంగా హైకోర్ట్ సూచనల మేరకు మన పిఎస్ పరిధిలో నమోదై ఇప్పటివరకు పెండింగ్‌లో ఉన్న రాజీ పడతగిన కేసులను ఈనెల 14వ తేదీన నిడమనూరు కోర్టు పరిధిలో కార్యక్రమంలో భాగంగా మెగా లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందున కక్షిదారులు తమ కేసుకు సంబంధించి రాజీ చేసుకోవడానికి లోక్ అదాలత్‌లో పాల్గొని తమ సమస్యలు పరిష్కరించుకోగలరు.

# అంబెడ్కర్ ఫెలో షిప్ అవార్డు గ్రహీత బుంగ సతీష్



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : 2019- 2020 సంవత్సరంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా నందు యాదాద్రి భువనగిరి జిల్లా నేషనల్ యూత్ వాలంటరీగా ఎంపికై ఎన్నో యువజన సంఘాలు ఏర్పాటు చేసి యువతకు అన్ని విషయాలు తెలియపరుస్తూ యువత ఏ విధంగా ఉండాలి అనే విషయాలపై మంచి సమాచారం అందిస్తూ స్వచ్ఛంద కార్యక్రమాల్లో పాల్గొని నేడు న్యూఢిల్లీలో పంచశీల ఆశ్రయం మురారి బైపాస్ నందు భారతీయ దళిత సాహిత్య అకాడమీ నేషనల్ అధ్యక్షులు సమనక్షర్ చేతుల మీదుగా అవార్డు తీసుకోవడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం నుండి యాదాద్రి నేషనల్ ఫెలోషిప్ అవార్డు రావడం నేషనల్ సోషల్ వర్కర్ గా ఇవ్వడం జరిగింది అతను మాట్లాడుతూ ఈ అవార్డు రావడం నాకు చాలా సంతోషమని తన మాటల్లో తెలిపారు.

# మాదకద్రవ్యాలు వలనే యువత చెడిపోతుంది

## పాలడుగు ప్రభావతి




నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : ప్రభుత్వం మానవ హక్కుల తో పాటు మహిళలకు ప్రత్యేకమైన హక్కులను కల్పిస్తున్నారు కానీ వాటికి రక్షణ కల్పించడంలో విఫలమవుతున్నాయని, హక్కులు హరించబడితే సమాజం ప్రమాదంలో పడుతుందని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి అన్నారు. మంగళవారం డిసెంబర్ 10న మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక నల్లగొండ పట్టణంలోని బాలికల జూనియర్ కళాశాలలో మానవహారాన్ని నిర్వహించి హక్కుల పట్ల వారికి అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా పాలడుగు ప్రభావతి మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో ఐక్యరాజ్యసమితిలో మానవ హక్కుల పై నిరంతరం చర్చలు జరుపుతూ మానవ జీవన వికాసానికి కావలసిన అనేక నూతన హక్కులను అందిస్తుంది. కానీ రోజురోజుకు జీవించే హక్కు ప్రమాదంలో పడిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మోడీ ప్రభుత్వం నిరంతరం హక్కులను హరించి వేస్తుందని వారన్నారు. ఐక్యరాజ్యసమితిలో భారతదేశ పాలకులు పుంకాను పుంకాలుగా ప్రసంగాలు ఇస్తారు కానీ తమ దేశంలో మహిళపై జరుగుతున్న ఆకృత్యాలపై గాని, దళితులపై జరుగుతున్న దాడుల పై గాని ఏనాడు స్పందించరని, ఉత్తర భారత దేశంలో మహిళపై అత్యాచారాలు తీవ్రమయ్యాయని వీటిపైన మోడీ ప్రభుత్వం ఏనాడు నోరు మెదుపదని వారన్నారు. దేశంలో రోజురోజుకు కులోన్మాధ హత్యలు, మహిళపై అత్యాచారాలు తీవ్రమయ్యాయని రోజురోజుకు మహిళ పట్ల క్రైమ్ రేటు పెరిగిపోతుందని అందుకు నిదర్శనం జాతీయస్థాయి క్రైం నివేదికే నిదర్శనం అన్నారు. ఆదివాసి గిరిజన మహిళలపై ఆకృత్యాలు ఎక్కువ అయ్యాయని వారి పట్ల ప్రభుత్వాలు పట్టి పట్టనట్లు వ్యవహరిస్తున్నాయని ప్రభుత్వం వారికి ప్రత్యేకమైన రక్షణ కల్పించాలని కోరారు. పార్లమెంటులో మహిళ కోసం పదుల చట్టాలు రూపొందించారు గాని ఆచరణలో అమలు కావడం లేదని వారు అన్నారు. భారత రాజ్యాంగం హక్కుల విషయంలో ఎలాంటి కులమత లింగ వివక్షత పాటించరాదని చెబుతున్నా మహిళలు హక్కులను పొందే విషయంలో తీవ్రమైన వివక్షతలకు గురవుతున్నారని ఆమె అన్నారు.దేశం నలుమూలల రోజుకు పదుల సంఖ్యలో అత్యాచారాలు జరుగుతున్న నిరోధించడంలో పాలకులు విఫలమయ్యారన్నారు. అధికారంలో ఉన్న ప్రజాప్రతినిధులు మంత్రులు నేరస్తులకు రక్షణ కల్పిస్తూ మహిళల పట్ల వివక్షత చూపుతున్నారని వారన్నారు.ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పోలేబోయిన వరలక్ష్మి రాష్ట్ర కమిటీ సభ్యులు కొండా అనురాదా సహాయ కార్యదర్శి భూతం అరుణకుమారి కారంపూడి ధనలక్ష్మి చెనబోయిన నాగమణి పాదురు గోవర్ధన మేకల వర్ణ ఎండీ సుల్తానా జిల్లా కమిటీ సభ్యులు కానుకుంట్ల ఉమారాని కౌసల్య శశికళ జంజిరాల ఉమా రామలింగమ్మ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కప్ పోటీలను ప్రారంభించిన స్పెషల్ ఆఫీసర్ జగదీశ్వర్ రెడ్డి

చివ్వెంల, మేజర్‌న్యూస్ ః మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో సీఎం కప్ పోటీలను స్పెషల్ ఆఫీసర్ జగదీశ్వర్ రెడ్డి, ఎంపిడివో చక్రాల సంతోష్ కుమార్‌తో కలిసి మంగళవారం పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడలు కూడా ఎంతో ప్రాముఖ్యమని రాష్ట్ర ప్రభుత్వం క్రీడారంగానికి ఎంతగానో ప్రోత్సహిస్తుందని, మన మండల క్రీడాకారులు జిల్లా, రాష్ట్రస్థాయిలో కూడా తమ ప్రతిభను కనబరచాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ ఆడెపు దయాకర్, జడ్‌పిహెచ్‌ఎస్ ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు యార రమేష్, పిడి శ్రీనివాసులు, ఉపాధ్యాయులు, పంచాయితీ కార్యదర్శి విక్రం, క్రీడాకారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# మెరిట్ స్కాలర్‌షిప్‌ల అందజేత



మోత్కూర్, మేజర్‌న్యూస్ : మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వవిద్యార్ధులు భారతి ఎడ్యూకేషనల్ ట్రస్ట్ అద్వర్యంలో 2023-24 విద్యా సంవత్సరంలో 6వ తరగతి నుండి 10వ తరగతివరకు ప్రతిభ కనబరిచిన విద్యార్ధులకు మెరిట్ స్కాలర్ షిప్‌లు అందజేశారు. ఈ సంధర్భంగా ఎడ్యూకేషన్ ట్రస్ట్ అధ్యక్షులు కె.దామోదర్ రాయుడు మాట్లాడుతూ తాము పాఠశాలకు అందజేస్తున్న వసతులను విద్యార్ధులు వినియోగించుకోని పోటి పడి చదివి మంచి ఫలితాలు సాధించాలని కోరారు. పలువురు పూర్వవిద్యార్ధులు పాఠశాల వసతులకు ఆర్ధిక సహాయం చేశారు. 6వ తరగతికి చెందిన వైష్ణవి, మనస్వీని, 7వ తరగతి విమల, సాత్విక, 8వ తరగతిఉషశ్రీ, ఉజ్వల, జ్యోతి, 9వ తరగతి శివాని, అర్చన, సాయి, పూజిత, 10వ తరగతి సరియుశ్రీ, తేజశ్రీ, విష్ణువర్ధన్, దీక్షత, హిమ, శ్రీయలకు మెరిట్ స్కాళర్ షిప్‌లు అందజేశరు. ఈ కార్యక్రమంలొ మున్సిపల్ చైర్మన్ కవిత, నారాయణ, సోమనర్సయ్య, సొమయ్య, గోపాల్‌రెడ్డి, తాదితారులు

# ఇచ్చిన హామీలను నెరవేర్చేంత వరకు మా పోరాటం ఆగదు

## మునుగోడు మండల ఆశా వర్కర్లు

## ఆశ వర్కర్లు ముందస్తు అరెస్టు స్టేషన్‌కు తరలింపు

మునుగోడు.మేజర్‌న్యూస్ః- తెలంగాణ కాంగ్రేస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చేంత వరకు మా పోరాటం ఆగదు అని మునుగోడు మండలం ఆశా వర్కర్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న ఆశ వర్కర్లుకు కనీస వేతనం 18 వేలు ఇవ్వాలని ఈఎస్ఐ, పిఎఫ్, కల్పించాలని కోరుతూ రాష్ట్ర కమిటీ ఆశ వర్కర్లు సమస్యల మీద అసెంబ్లీ ముట్టడికి పిలుపునివ్వడంతో మునుగోడు మండలంలోని ఆశ వర్కర్లను ముందస్తు అరెస్టు చేసి మునుగోడు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా యొక్క సమస్యల మీద మాట్లాడే హక్కు లేదని ప్రభుత్వం మీద తీవ్రంగా మండిపట్టారు. ప్రభుత్వం ఆశా వర్కర్లకు ఏలాంటి ఉద్యోగ భద్రత ఇవ్వకుండా మమ్మల్ని అన్ని రకాలుగా గ్రామాలలో వివిధ రకాల పనులను చేయించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఆడబిడ్డ పురిటి నోప్పులతో బాధపడుతున్న ప్రతి ఆడ బిడ్డకు అర్ధరాత్రి పగలు అని చూడకుండా ఆడ బిడ్డల ప్రాణాలకు మరియు పుట్లబోయే పనికందు ప్రాణాలకు రక్షణగా ఉంటూ ఒక మంత్రస్థానిగా గ్రామాలలో పనిచేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించాలని కోరారు. సమస్యలను చెప్పుకోనివ్వకుండా ప్రభుత్వం మమ్మల్పి అడ్డుకోవడం చాలా దుర్మార్గమైన దుశ్చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రేస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన విధంగా అధికారంలోకి రాగానే 9 నెల 18 వేలు ఇస్తామని ఇవ్వకపోవడం దారుణమని మండిపడ్డారు. అరెస్టు అయిన వారిలో మునుగోను మండల ఆశా వర్కర్లు అన్నారు.

# సెట్విన్‌లో ఉద్యోగ అవకాశాలు

## శిక్షణ కేంద్రం ఇన్చార్జి ఏం.సరిత

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నల్లగొండ జిల్లా కేంద్రంలోని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేతులమీదుగా ఇటీవల ప్రారంభించిన వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రం(సెట్విన్)లో తాత్కాలిక పద్ధతిలో ఉద్యోగాలను భర్తీ చేయడం జరుగుతుందని శిక్షణ కేంద్రం ఇన్చార్జి ఏం.సరిత ఒక ప్రకటనలో తెలిపారు. ఫ్యాషన్ డిజైనింగ్, బ్యూటిషన్, ఆర్ అండ్ ఏసి, మొబైల్ సర్వీసింగ్, సిసి టీవీ ఇన్స్టాలేషన్ అండ్ సర్వీసింగ్, ఎలక్ట్రీషియన్, ప్లంబింగ్, కంప్యూటర్స్, ఆటోమొబైల్స్‌లో అనుభవం గల వారి నుంచి ఈనెల 18 వరకు నల్గొండలోని దేవరకొండ రోడ్‌లో గల సెట్విన్ కేంద్రంలో దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఫ్యాషన్ డిజైనింగ్ సంబంధించి ఫ్యాషన్ డిజైనింగ్‌లో డిప్లమా లేదా ఏదైనా విశ్వవిద్యాలయం నుంచి డిగ్రీ, బ్యూటిషన్‌కు బ్యూటిషన్‌లో డిప్లమా లేదా ఏదైనా విశ్వవిద్యాలయం నుంచి డిగ్రీ, ఆర్‌అండ్ ఏసి అభ్యర్థులకు పాలిటెక్నిక్ లేదా ఇంజనీరింగ్ అభ్యర్థులు అర్హులని పేర్కొన్నారు. మొబైల్ సర్వీసింగ్ అభ్యర్థులకు మొబైల్ సర్వీసింగ్ లో డిప్లమా లేదా ఏదైనా విశ్వవిద్యాలయం నుంచి డిగ్రీ, సీసీటీవీ ఇన్స్టాలేషన్ అండ్ సర్వీసింగ్ అభ్యర్థులకు డిప్లమా లేదా ఏదైనా విశ్వవిద్యాలయం నుంచి డిగ్రీ, ఎలక్ట్రీషియన్ కు డిప్లమా ఇన్ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్, ప్లంబింగ్‌కు డిప్లమా ఇన్ సివిల్ ఇంజనీరింగ్, కంప్యూటర్స్కు ఎంసీఏ/ఎమ్మెస్సీ (కంప్యూటర్స్), బీఎస్సీ (కంప్యూటర్స్), ఆటోమొబైల్ అభ్యర్థులకు డిప్లమా ఆటోమొబైల్స్‌లో అనుభవం ఉన్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని పేర్కొన్నారు. ఆయా కోర్సులకు సంబంధించి ఎంపికైన అభ్యర్థులకు రూ.15 నుంచి 20 వేల వరకు వేతనం అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ ఉద్యోగాలు పూర్తిగా తాత్కాలికమని, ఎట్టి పరిస్థితులలో రెగ్యులర్ చేయబడవని స్పష్టం చేశారు. అర్హులైన,ఆయా కోర్సులలో అనుభవం ఉన్న అభ్యర్థులను మాత్రమే ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. పూర్తి వివరాలకు సెట్విన్ కేంద్రం ఇంచార్జ్ సెల్ 97050441789 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

# అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం

తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆశా వర్కర్ల మండల అధ్యక్షురాలు వీరబత్తిని బాలమణి అన్నారు. మంగళవారం హైదరాబాదులో ఆశా వర్కర్ల నిరసన కార్యక్రమానికి వెళ్లకుండా ముందస్తు అరెస్టు చేసి ఆశా వర్కర్లను తుర్కపల్లి పోలీస్ స్టేషన్ తరలించారు. అరెస్ట్ అయిన వారిలో ఆశా వర్కర్లు వరమ్మ, వరలక్ష్మి, అనురాధ ,మంజుల, మాధవి, అంబికా ,జ్యోతి ,సుజాత, సంతోష, బుజ్జి, లత, కవిత, తదితరులు ఉన్నారు.

# అంగన్వాడి సెంటర్లలో యూనిఫాం పంపిణీ



తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : తుర్కపల్లి మండలం వీరారెడ్డిపల్లి గ్రామంలోని రెండు అంగన్వాడీ కేంద్రాలలో ప్రభుత్వం పిల్లలకు పంపిణీ చేసిన యూనిఫామ్ లను అంగన్వాడీ టీచర్లు మంగళవారం పిల్లలకు అందజేశారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్లు తునికి లక్ష్మి ,సిహెచ్.స్వరూప లు మాట్లాడుతూ ప్రభుత్వం పంపిణీ చేసిన యూనిఫామ్ను పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయాలు, పిల్లల తల్లులు, పిల్లలు పాల్గొన్నారు

# సీఎం చీఫ్ పిఆర్‌ఓను సన్మానించిన అయ్యప్ప స్వాములు

తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన అయ్యప్ప స్వాములు ముఖ్యమంత్రి చీఫ్ పిఆర్‌ఓ బోరెడ్డి అయోధ్య రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు అయ్యప్ప స్వామి వారి ప్రసాదాన్ని అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి గురుస్వామి పెండెం శ్రీనివాస్, గురుస్వాములు బద్దం రామ్ రెడ్డి, పత్తిపాటి ఆనంద్, బొల్లారం రవి పాల్గొన్నారు.

# శాంతి భద్రత పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

## తుర్కపల్లి ఎస్ఐ మహమ్మద్ తక్యుద్దీన్

తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : శాంతి భద్రత పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు భాగస్వాములు కృషి చేయాలని, తుర్కపల్లి ఎస్ హెచ్ ఓ మహమ్మద్ తక్యుద్దీన్ మంగళవారం మండల కేంద్రంలోని పోలీసులు, ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ (అర్ ఏ ఫ్) సమన్వయంతో శాంతిభద్రతలు శాంతిభద్రతల పరిరక్షణ కోసం ఫ్లాగ్ మార్చ్(కవాతు) నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,..చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకుండా పోలీసులకు సహకరించాలని కోరారు.మండల ప్రజలలో విశ్వాసాన్ని నింపడం మత సామరస్యాన్ని పెంపొందించడం శాంతిభద్రతల పరిరక్షించడం ఈ కవాతు లక్ష్యం అని తెలిపారు. చట్టాన్ని అతిక్రమిస్తే ప్రభుత్వ పరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎటువంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకువచ్చి సమరస్యంగా పరిరక్షించకావాలని సూచించారు. అదేవిధంగా గ్రామాలలో యువత చెడు అలవాట్లకు బారిన పడకుండా భవిష్యత్తులో స్థిరపడే విధంగా మంచి మార్గాన్ని ఎంచుకొని పట్టుదలతో చదివి ఉపాధ్యాయులకు, చదువుతున్న స్కూల పేర్లు తీసుకురావాలని కోరారు.

### కుందూరు జైవీర్ రెడ్డి సొంత నిధులతో

## వీరసేన కె.జె.ఆర్ ఫౌండేషన్ దుప్పట్ల పంపిణీ





గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : గుర్రంపోడ్ మండల కేంద్రంలో నాగార్జునసాగర్ నియోజకవర్గ శాసనసభ్యులు కుందూరు జేవిరెడ్డి ఆదేశం అనుసారం వీర సేన కేజేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, ప్రభుత్వ కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల పాఠశాల, టిఎస్ఎంఎస్ తెలంగాణ మోడల్ స్కూల్, పిట్టలగూడెం మైనార్టీ పాఠశాల లో,దుప్పట్లు పంపిణీ చేసిన గుర్రంపోడు కాంగ్రెస్ పార్టీ మండల ఈ కార్యక్రమంలో మండల సీనియర్, యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహావిష్కరణకు భూమి పూజ



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని దిర్శనపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసే అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు మంగళవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు పాండవుల లింగయ్య, సీనియర్ నాయకులు రాచకొండ అయోధ్యలు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ విగ్రహాన్ని గ్రామంలో ఏర్పాటు చేసుకోవడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంట పెద్ద మన్సూర్, మేడి బిక్షం, గంట ఎర్ర సాలయ్య, కాంగ్రెస్ యువజన నాయకులు గంట నరేష్, గంట రామ కృష్ణ, వీరేష్, మధుసూదన్, ఉమేష్, అన్నమయ్య, మధుకర్ పాల్గొన్నారు.

## ప్రజాపాలన ప్రభుత్వ సంక్షేమ పథకాల పై కళా ప్రదర్శన

నూతనకల్, మేజర్‌న్యూస్ : జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి పర్యవేక్షణలో మండల పరిధిలోని బక్కహేమ్ల తండా గ్రామంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు, పరిసరాల పరిశుభ్రత,గంజాయి, డ్రగ్స్ నిర్మూలన పై , సంక్షేమ పథకాలను ప్రజలకు వివరంగా సాంస్కృతిక సారధి కళాకారులు తమ కళారూపాల ద్వారా వివరించారు.ఈ కార్యక్రమంలో. సాంస్కృతిక సారధి టీం లీడర్ ఈర్ల సైదులు, గడ్డం ఉదయ్, వెన్నెల నాగరాజు,పాలకుర్తి శ్రీకాంత్,డప్పు శంకర్,పాక ఉపేందర్, మేడిపల్లి వేణు, మద్దిరాల మంజుల,సిరిపాంగి రాధ,నెమ్మాది స్రవంతి, మల్లెపాక శిరీష,గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గీత కార్మికులకు అన్ని విధాలుగా న్యాయం చేయాలి

### గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు ఎలికట్టే విజయ్ కుమార్ గౌడ్



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : గీత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా న్యాయం చేసే విధంగా కృషి చేయాలని గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు ఎలికట్టే విజయ్ కుమార్ గౌడ్ అన్నారు. మంగళవారం యాదగిరిగుట్ట పట్టణంలోని గౌడ సత్రం లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గీతా కార్మికులకు అనేక విధాలుగా అన్యాయం జరుగుతుందని అన్నారు. తాటి, ఈత చెట్లను పెద్ద ఎత్తున పెంచుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం సహకరించాలని కోరారు. ఇందుకోసం తాటి, ఈత చెట్ల విత్తనాలతో పాటు వాటిని పెంచుకునేందుకు భూమిని కూడా కేటాయించాలని కోరారు. అదే విధంగా గీతా కార్మికులకు సేఫ్టీమోకులను పెద్ద ఎత్తున అందజేయాలని కోరారు. రాష్ట్రంలో గీతా కార్మికులు 2 లక్షల 18 వేల మందికి సేఫ్టీ కిట్లు ఇవ్వాలని కోరారు. కీతా కార్మికులు ప్రతిరోజు ప్రమాదకర పరిస్థితుల్లో తాటి చెట్లు ఎక్కి కల్లును తీస్తారని రోజుకు మూడు పూటలా వారు ప్రమాదకర పరిస్థితుల్లో తాటి చెట్లు ఎక్కి, దిగుతూ తమ జీవన పోరాటాన్ని కొనసాగిస్తున్నారని అన్నారు. ఈ పరిస్థితుల్లో వారికి సేఫ్టీ కిట్లను అందజేస్తే కొంత రక్షణ ఏర్పడుతుందని అన్నారు. గీతా కార్మికులు చనిపోయిన తర్వాత ఆదుకోవడం కంటే వారు ప్రమాదాల బారిన పడకుండా తాటి చెట్లు ఎక్కి కిందపడి చనిపోక ముందే సరైనటువంటి రక్షణ కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ట్యాంకుబండు పై ఏర్పాటు చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం గీతా కార్మికులకు ఇచ్చిన హామీలన్నీ నిలబెట్టుకోవాలని కోరారు. ఇతర కులవృత్తుల వారికి కేటాయిస్తున్న విధంగానే గీత కార్మికులకు కూడా అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని కోరారు. గీత వృత్తిని నిలబెట్టేందుకు గీతా కార్మికులను ఆదుకునేందుకు ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ను విడుదల చేయాలని కోరారు. అదేవిధంగా వైన్స్ టెండర్లలో గీతా కార్మికులకు ఎక్కువ శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరారు. గీత కార్మికులకు తగిన విధంగా న్యాయం జరిగే వరకూ తమ సంఘం తరపున పోరాటం కొనసాగిస్తామని అన్నారు. తమ సంఘం పార్టీలకు అతీతంగా కేవలం గీతా కార్మికుల పక్షాన్ని, గౌడ కులస్తుల పక్షాన మాత్రమే పోరాటం చేస్తుందని అన్నారు. గౌడ కులస్తులకు తగిన విధంగా న్యాయం జరిగే వరకూ ఎప్పటికప్పుడు తమ సంఘం తరపున పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. సమావేశంలో సంఘం రాష్ట్ర జిల్లా నాయకులు దుర్గా గౌడ్, వెంకటేష్ నారాయణ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, దేవేందర్ గౌడ్, సోమనారాయణ గౌడ్, నరసింహ గౌడ్, తీగల రంగన్న గౌడ్, రాజా గౌడ్, విశ్వనాథన్ గౌడ్, పరుశురాములు గౌడ్, నరేంద్ర గౌడ్, సత్యనారాయణ గౌడ్, దంతూరి సోమన్న గౌడ్, శేఖర్ గౌడ్ పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న జైనపల్లి గ్రామస్థులు

బీబీనగర్,మేజర్,న్యూస్ ః మండలంలోని జైనపల్లి గ్రామానికి చెందిన ఎలిజర్ల శివరామకృష్ణ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గుర్రై తీవ్ర గాయాలయ్యి లేవలేని స్థితిలో మంచానికి పరిమితం కాగా గ్రామస్థులు మానవతా దృక్పథంతో సహాయం చేయడానికి ముందుకు వచ్చారు.అందరి సహకారంతో లక్ష రూపాయల ఆర్థిక సాయం మంగళవారం అందజేసి మానవత్వం చాటుకున్నారు.బాధితుని కుటుంబ సభ్యులు గ్రామస్థులకు కృతజ్ఞతలు తెలియజేశారు.



## పేద ప్రజలకు సేవచేయడమే బీర్ల ఫౌండేషన్ లక్ష్యం

### – బీర్ల ఫౌండేషన్ చైర్‌పర్సన్ బీర్ల అనిత



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : ఆలేరు నియోజకవర్గంలో బీర్ల ఫౌండేషన్‌తో ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యేగా ఉన్న అప్పటి ఫౌండేషన్ చైర్మన్ బీర్ల ఐలయ్య అనేక సేవలు చేశారు. ఇప్పుడు బీర్ల ఫౌండేషన్ ఛైర్‌పర్సన్‌గా బీర్ల అనిత ఆపదలో ఉన్నవారికి ఆర్థిక సహాయం అందిస్తూ అదేవిధంగా ఉచిత అంబులెన్స్‌తో సేవలందిస్తు ఎంతో మంది ప్రాణాలకు ఉపిరిణిస్తున్నారు.నిరుపేద అడబిడ్డ పెళ్లిళ్లకు ఆర్థిక సహాయలు, కానుకలను అందజేస్తూ ఆసరాగా లిబీర్ల ఫౌండేషన్ చైర్‌పర్సన్ బీర్ల అనిత ఉంటున్నారు. మోటకొండూరు మండల చావపూర్ గ్రామానికి చెందిన గంగపురం రేణుక శంకర్ కూతరు వివాహానికి, రాజపేట మండలం చల్లురు గ్రామానికి చెందిన మహమ్మద్ యాకుబి కూతురు వివాహానికి, యాదగిరిగుట్ట న్యూ గుండ్లపల్లికి చెందిన వడ్డేమాన్ భార్గవి, దీపక్ కుమార్ కూతరు వివాహానికి, యాదగిరిపల్లికి చెందిన సురేష్ గాయపడగా వారి కుటుంబాలకు సహాయం చేసి బీర్ల అనిత అండగా నిలుస్తున్నారు. అదేవిధంగా ఉచిత అంబులెన్స్ సౌకర్యం కోసం 8297107108 నెంబర్ కు కాల్ చేయాలని సూచించారు. పేద ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా బిర్ల ఫౌండేషన్ పని చేస్తుందని తెలిపారు.

## ఆంజనేయస్వామివారికి పంచామతాభిషేక పూజలు



హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః మండలంలోని బూరుగడ్డ గ్రామంలో గల శ్రీ ఆదివరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాలస్వామి దేవాలయంలో క్షేత్రపాలకుడైనే ఆంజనే యస్వామివారికి మంగళవారం పంచామతా భిషేకం,108 త మలపాకులచే ఆకుపూజ, గంధ సిందూరము, పానకం, వడపప్పు,పండ్లు నారికేళము, పులిహోర, వడమాల,ప్రసాద నివేదనేలతో పూలదండ అలంకరణ సహిత పూజా కార్యక్రమాలను నిర్వహించారు.కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యరగాని గురవయ్య, దర్మకర్తలు అంజయ్య,హరీష్, నరసింహారావు, కష్ణ ప్రసాద్, హనుమంత రావు, మేరిగ కవిత,ఆలయ ఈవో లక్ష్మణ్‌రావు,అర్చకులు హరీష్‌కుమారచార్యులు, జనిగల శ్రీనివాస్ గౌడ్,గుండా బ్రహ్మం,యరగాని పూర్ణ, ప్రదీప్‌కుమార్, సావిత్రమ్మ,సక్కు బాయమ్మ,లక్ష్మీ,ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

### పంజాల శ్రీనివాస్ గౌడ్

బీబీనగర్, మేజర్‌న్యూస్ ః మండలంలోని కొండమడుగు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎరుకలి సత్తయ్య గౌడ్ అనారోగ్యంతో మంగళవారం మరణించారు.విషయం తెలిసిన వెంటనే యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు పంజాల శ్రీనివాస్ గౌడ్ మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.వారితో పాటు గ్రామంలోని కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

సూర్య



# కొండపైన పుష్కరణీ చెంతగల ఆంజనేయ స్వామికి ఆకు పూజ



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో మంగవారం క్షేత్ర పాలకుడు ఆంజనేయ స్వామి వారికి శాస్త్రోక్తంగా నాగవల్లి దళార్చనలు కొనసాగాయి. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి నిత్యారాధనలు జరిగాయి. విష్ణు పుష్కరిణి చెంత గల ఆంజనేయ స్వామికి అర్చక బృందం పురోహితులు భార్గవాచార్యులు, అర్చకులు కోమండూరి ఫణీంద్రాచార్యులు మాన్య సూక్త పటణాలతో అభిషేకం నిర్వంహించారు. సింధూరం వివిధ రకాల పూల మాలలతో, వెయ్యి ఒకటి తమలపాకులతో స్వామిని అలంకరించి సహస్ర నామ పటణాలతో నాగవల్లి దలార్చన నిర్వహించారు. ప్రధాన ఆలయంలో స్వయంభూలను కవచం మూర్తులను పూజించిన అర్చకులు మండపంలో ఉత్సవమూర్తులకు అభిషేకించి అర్పించారు. పాతగుట్టలో ఆంజనేయ స్వామికి ఆకు పూజ నిర్వహించారు. అనుబంధ రామలింగే శ్వరుడిని కొలిచి చర మూర్తులను పంచామృతాలతో అభిషేకించి బిల్వ పత్రాలతో అర్పించారు.

# మురికి కాలువలు తోవ్వారు... అలానే వదిలేశారు

## - పట్టించుకోని కాంట్రాక్టర్

## - మున్సిపల్ అధికారులు ఎక్కడ ?



భువనగిరి, మేజర్‌న్యూస్ : అసలే చలికాలం ఆ పైన దోమలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు. భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని 26వ వార్డులో గత 15 రోజుల క్రితం మురికి కాలువ కోసం సంబంధిత కాంట్రాక్టర్ కాలువను త్రవ్వి, అలానే వదిలేయడంతో, మురికి నీటితో పాటు ఇటీవల కురిసిన వర్షపు నీరు నిలిచిపోవడంతో దోమలు విపరీతంగా చేరి పలు రోగాలకు కారణం అవుతున్నాయని ఆవేదన వ్యక్తపరిచినారు ఆ కాలనీ వాసులు. పాత మాన్యువల్స్‌కు బదులుగా కొత్త మాన్యువల్స్ ఏర్పాటు చేసినప్పటికీ వాటిని కలపకపోవడంతో బంగారు వెంట పోవడం జరుగుతుంది. ఇళ్ల ముందు అలాగే నిలిచిపోవడం జరుగుతుంది. పలుమార్లు సంబంధిత అధికారులకు తెలియపరచినప్పటికీ, నేటికీ పదిన చర్యలు తీసుకోక పోవడం చాలా బాధాకరమని ప్రజలు తెలుపుతున్నారు.

# హక్కులను గౌరవించినప్పుడే సమాజంలో శాంతి సామరస్యం




హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ ః మన హక్కులను సమాజంలో అనుభవిస్తూ ఇతరుల హక్కులను గౌరవించినప్పుడే సమాజంలో శాంతి సామరస్యం నెలకొంటుందని ప్రియదర్శిని విద్యాసంస్థల చైర్మన్ పశ్య శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని ప్రియదర్శిని జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆ'ద్వర్యంలో ప్రపంచ మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని కళాశాలలో సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ 1948 డిశంబర్ 10 న ఐక్యరాజ్య సమితి ప్రజలందరికి స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం అందించాలనే ఉద్దేశంతో డిశంబర్ 10న ప్రపంచ మానవ హక్కుల దినోత్సవాన్ని ప్రకటించడం జరిగిందని దానిని మనం జరుపుకుంటున్నా మన్నారు. మన హక్కులతో పాటు ॰'ద్యతను కూడా సక్రమంగా నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలోకళాశాల ప్రిన్సిపల్ సిహెచ్.॰లసైదులు,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అ'దికారి జక్కుల రమేష్, శిరీష,కోలాహాలం లక్ష్మణ్‌రాజు, అ'ద్యాపకులు కనకాంబర్ కుమార్, రేణుక, అమూల్య,అస్మా,విద్యార్థులు పాల్గొన్నారు.

# లింగ ఆధారిత హింస పై ర్యాలీ

## - డాక్టర్ ప్రమీల




భువనగిరి, మేజర్‌న్యూస్ : సార్ప్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో "అంతర్జాతీయ హింసకు వ్యతిరేఖంగా మహిళలపై బాలికలపై జరిగే హింసను వ్యతిరేకించే దినోత్సవం". ఈ రోజు సార్ప్ సచ్చంద సంస్థ అధ్యక్షురాలు డా. ప్రమీల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళలపై, బాలికలపై జరిగే హింస వ్యతిరేక పక్షోత్సవాలను పురస్కరించుకొని నవంబర్ 25 నుంచి వివిధ కార్యక్రమాల ద్వారా అవగాహన కార్యక్రమాలు గ్రామాలలో ఆటపాటల ద్వారా హింసా వ్యతిరేక దినోత్సవం చైతన్య కార్యక్రమాలు చేస్తూ డిసెం బర్ 10 మానవ హక్కుల దినోత్సవం ముగింపు కార్యక్రమాల ద్వారా దాదాపు 200 మంది విద్యార్థిని విద్యార్థులు, మహిళలచే ర్యాలి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ పాపిరెడ్డి గారు జెండా ఊపి ర్యాలి ప్రారంభించారు. జూనియర్ కాలేజి, బస్టాండ్ మరియు అంబేద్కర్ చౌరస్తా నుంచి పెన్షనర్ బిల్డింగ్ వరకు సాగింది. ర్యాలిలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, పారాలీగల్ వాలంటీర్స్ మల్లేశం, శ్రీశైలం, డిఫెన్సు కౌన్సిల్ శంకర్, రిటైర్డ్ ఎం.ఆర్.ఓ. మోహన్ రెడ్డి పాల్గొన్నారు. పెన్షనర్ బిల్డింగ్‌లో డా. ప్రమీల అధ్యక్షతన సఖీ కేంద్ర నిర్వాహకురాలు లావణ్య ప్రారంభించారు. ముఖ్య అతిధిగా మహిళా శిశు సంక్షేమ శాఖ భువనగిరి మండల సిడిపిఓ శైలజ పాల్గొన్నారు. మహిళల లింగ వివక్షత కోసం డిఆర్‌డిఏ ఏపిడి ఆనంద్, హింస కోసం ఎలాంటి చట్టాలు ఉన్నాయి అనే విషయంపై శంకర్, సుదర్శన్, శివలింగం గార్లు మాట్లాడారు. పని చేసే చోట లైంగిక వేధింపులు అనే అంశాన్ని వరలక్ష్మి, వచ్చిన మహిళలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సార్ప్, సఖీ సిబ్బంది, హబ్ సిబ్బంది, కాలేజి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# వైభవంగా స్వర్ణగిరీషుడి తిరువీధి ఉత్సవం



భువనగిరి, మేజర్‌న్యూస్ : కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది. సుప్రభాత సేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మ వారు, ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది. 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణలతో సువర్ణ బిందె తీర్ధమును బంగారుబావి నుండి తీసుకు వచ్చారు. ఉదయం 7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని నవరత్న ఖచిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి అనంతనామ దేయుడైన శ్రీవారికి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వర్ణగిరి క్షేత్రంలో లోక కళ్యాణం కోసం అర్చక స్వాములు శ్రీ సుదర్శన నారసింహ హవనంను నిర్వహించారు. ఉదయం 10:30నిలకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పట్టు పీతాంబరాలు ధరింపజేసి సువర్ణభరిత వజ్రాభరణాలతో, సుగంధభరిత పుష్ప మాలలతో అలంకరించి శ్రీ స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని అర్చక స్వాములు శ్రీవారి వైభవోత్సవ మండపంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు భక్తులు శ్రీవారి కల్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా తిలకించారు. ప్రతి రోజు స్వర్ణగిరిలో అఖిలాండకోటి బ్రహ్మండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా ఈరోజు సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30కు ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. తిరువీధి ఉత్సవ సేవ అనంతరం స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదిప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణలతో శ్రీ స్వామివారిని అర్చించి మహా మంగళహారతులు సమర్పించారు భక్తులు శ్రీవారిని నయనానందకరంగా దర్శించుకున్నారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు.

## డిసెంబర్ 10న

# ప్రపంచ మానవహక్కుల దినోత్సవం

హాలియా, మేజర్‌న్యూస్ : భారతదేశంలో మనుస్మృతి వలన వేల సంవత్సరాలుగా అమానుషాలు, అకృత్యాలతో నిండిపోయిన భారతదేశ చరిత్రను తిరగరాసిన చరిత్రకారుడా, బానిస సంకెళ్ళతో కొట్టుమిట్టాడుతున్న కోట్లమంది ప్రజల దాస్య శృంఖలాలను తెంచిన మహా జ్ఞాన సూర్యుడా, వీరుడా, అంటరాని, అణగారిన, అణచివేయబడుతున్న జాతుల తరతరాల తలరాతలను మార్చి భావితరాలకు బంగారు భవిష్యత్తును ప్రసాదించిన యుగపురుషుడా, చదువు సమాజానికి ఎంత అవసరమో తెలియచేసిన విద్యావేత్త, మేధస్సు సమాజ పురోభివృద్ధికి మూల కారణమని నిరూపించిన ప్రపంచ మేధావి, విశ్వ విఖ్యాత మానవహక్కుల ప్రదాత, భారతరత్న బాబాసాహెబ్ డా.బి.ఆర్.అంబేద్కర్ ను ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా స్మరించుకొని ఆయన చూపిన బాటలో నడుద్దాం.

